# అల్లరి

ALLARI



## చెప్పుకోండి

- ఊరంతటికీ ఒక్కటే దుప్పటి?

  **- ఆకాశం**

- ఎందరు ఎక్కినా విరగని మంచం?

  **- అరుగు**

- అందని వస్త్రంపై అన్నీ ముత్యాలే!

  **- నక్షత్రాలు**

## మంచి మాట



నీ బానిసత్వాన్ని నువ్వే పోగొట్టుకోవాలి. దేవుడి మీదకానీ, మహానుభావుల మీద కానీ ఆధారపడకు!

**- డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్**

## టంగ్ ట్విస్టర్స్



He would
chuck,
he would,
as much
as he could,

## కనుక్కోండి



**కింది బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి.**

# తెలివితక్వ గాడిది

హిందీ కథ

... ✍ పత్తిపాక మోహన్

**మన నస్రుద్దీన్**

గాడిది దెంకపోయి మాలెస్క రోజులు అయింది. నస్రుద్దీన్ దాన్ని యాజ్జేసుకుంటనే ఉండె టోడు దినాము. ఒకపారి చాయ దుకుణంల గూసొని బాధవడ వట్టిండు. గాయినె బాధవడుడు జూశిన దోస్తుగాళ్లు.. ''మియా! నీ గాడిది ఎంత మంచిగుండే!'' అని ఒగడంటే.. ''అవు! మస్తు పనిజేస్తుండే!'' అని ఇంకోడు. గిట్ల నస్రుద్దీన్ నారాజ్ గావాల్నని నపరో మాట అనుకుంట ఊకుండవెట్ట వట్టిండ్లు. అంతట్లకే ఒక సోపతోడు.. ''మియా! నీ గాడిది నీకంటె గూడ మంచిదే! గది సాధు జంతువు గూడ!'' అన్నడు. గా మాటిన్న నస్రుద్దీన్.. ''అగో! గట్లెట్ల!? నా గాడిది నాకంటే సాధువు ఎట్లయితదిరా! ఛల్.. నేనే మంచోన్ని! నేనే సాధువును!'' అంట ఒర్ర వట్టిండు. ''అట్లగాదు మియా! నీ గాడిది ముంగట ఒక బకిట్ల సారా! ఒక బకిట్ల నీళ్లు వెడితె.. అది నీళ్లే దాగుతది! సారా దాగది. మరి గసొంటి గాడిది సాధువు గాదారా మరి!'' అంట అన్నడు. దానికి నస్రుద్దీన్.. ''అరే.. మీకు దిమాక్ లేదు! గాయింత ముచ్చటకే అది సాధువైద్దా! దానికి నాకంటె తెలివి తక్కువ.. గంతే!'' అనుకుంట, అక్కడికెళ్లి లేశిపేయిండు.



## మీకు తెలుసా?



టైప్ రైటర్‌లో కానీ, కంప్యూటర్ కీబోర్డులో కానీ అక్షరాలు క్రమపద్ధతిలో ఉండవు. అయితే, టైప్ రైటర్ కనిపెట్టిన మొదట్లో ఏబీసీడీలు వరుసగానే ఉండేవి. దాంతో అందరూ చాలా సులభంగా టైప్ చేయగలగడంతో.. టైప్ రైటర్ జామ్ అయ్యేది. ఆ వేగాన్ని తగ్గించి, టైప్ రైటర్ జామ్ కాకుండా ఉండేందుకే.. ఇప్పుడున్న QWERTY కీ బోర్డును తీసుకొచ్చారు.

## అమర్చండి



A E T

**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**

## పద్యం - భావం

**ఎద్దుకైన (గాని యేడాది తెల్పిన**
**మాట దెలిసి నడచు మర్మమెఱిగి**
**మొప్పె తెలియలేడు ముప్పదేండ్లకునైన**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** బండినిలాగే ఎద్దుకైనా ఒక ఏడాదిపాటు శిక్షణ ఇస్తే.. మనుషుల మాటలు అర్థం చేసుకుంటుంది. అందుకు తగ్గట్టుగా నడుచుకుంటుంది. కానీ, మూఢుడు మాత్రం ముప్పై ఏండ్లకైనా బుద్ధి నేర్వలేడు. మూఢత్వాన్ని మార్చుకోలేడు.